# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు



శుభాకాంక్షలు

ప్రముఖ న్యాయవాది

శ్రీ వి.అనంతరామయ్యకుమారుడు

*అజయ్ – పద్మప్రియల*

వివాహం 28-6-92 తేది జరిగిన శుభసందర్భంలో మా శుభాకాంక్షలు

రొటేరియన్ డి.సి.హరిబాబు


# మాటవినని మంత్రులను వదిలించుకోనున్నాడా ముఖ్యమంత్రి?

రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం దగ్గర పడిందని రాజకీయ జ్యోతిష్యులు చెప్తున్నారు. ముఖ్యమంత్రి మూడ్ ఆ రకంగానే కన్పిస్తోంది. ఇప్పటికి ఏ పది, పదిహేనుసార్లో మంత్రిత్వాల మార్పు చేర్పుల ప్రస్తావన వచ్చి వుంటుంది; వచ్చిన ప్రతిసారీ వాయిదా పడుతూనే వచ్చింది. ఈ సారి మాత్రం అట్లా జరగదని అందరి నమ్మకం.

ఈ వారంలో ముఖ్యమంత్రి ప్రభుత్వ కార్యదర్శులను బదలీ చేశారు. అందులో ముఖ్యమైనది - ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ మాధవరావు గారి బదలీ.



జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయిన మూడవ రోజునుంచి, ఆయన అనుచరులకు మాధవరావు గారి పట్ల అసంతృప్తే! ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆఖరకు ముఖ్యమంత్రి అంతరంగికులు కూడా మాధవరావు గారి పట్ల అయిష్టులే. అయితే ఎందరెన్ని రకాలుగా చెప్పినా - ముఖ్యమంత్రి మాత్రం ఆయన్ను కదిలించలేదు. అర్జున రావుతో ఘర్షణ వైఖరి నవలంబించి, కరపత్రాల యుద్ధంచేసినా పట్టించుకోలేదు. అటువంటి వాడు ఇప్పుడు ఉన్నట్లుండి తరలించేశారు. ఈ మార్పుకు కారణమేమిటో ఎవరికి బోధపడడంలేదు. కొత్త కార్యదర్శి శ్రీ ఎస్‌వి ప్రసాద్ - మంచి తనం మూర్తీభవించిన అధికారి. ముఖంలో ఎప్పుడూ చిరునవ్వు చెరగదు. విసుగు కన్పడదు. సౌమ్యంగా ప్రవర్తిస్తూ, చలాకీగా విధులు నిర్వర్తించే వ్యక్తి. ఆయన రాక ముఖ్యమంత్రి అనుచరులకు సంతోషదాయక మైన విషయమే.

కార్యదర్శుల బదలీ తదుపరి కార్యక్రమం మంత్రుల మార్పే. ఈ పుణ్యకార్యానికి ఇప్పుడు విఘ్నాలేమీ లేవు.. ఉప ఎన్నికలూ పూర్తయినాయి; అసమ్మతి జ్వాలలు తాటాకు మంటలవలె చల్లారి పోయాయి. రాష్ట్రపతి ఎన్నికా మరొక పది రోజులలో పూర్తవుతుంది. ఆలోగా గాని, అది జరిగిన వెను వెంటనే కాని విస్తరణ జరుగుతుందని అంచనా. జనార్ధన రెడ్డి మంత్రి వర్గంలోని చాలామంది మంత్రులు ఏదో ఒక సమయంలో ఏదో ఒక రూపంలో అసమ్మతి తొడుగు తొడుకున్నవారే. కొందరు తర్వాత జాగ్రత్తపడి ఆమేకప్ తుడిచేసుకున్నారు; సంగీతం వెంకటరెడ్డి వంటి వారు మాత్రం మూర్ఖంగా ప్రవర్తిస్తున్నారు. తనతోటి వున్న మంత్రులలోనూ కొందరిపట్ల ముఖ్యమంత్రికి సదభిప్రాయం లేదు. ఇటు వంటి నచ్చని మంత్రులందరినీ సాగనంపి, హితులైన వారికి ప్రమోషన్‌లిచ్చి, కొందరు ఎమ్మెల్యేల కోరిక తీర్చి, ప్రభుత్వపు పగ్గాలు చేతిలో గట్టిగా పట్టుకోవాలన్నది ముఖ్యమంత్రి ఆలోచన.

పివి రియో సదస్సుకు పోబోయే ముందు ఒకసారి ఈ ప్రస్తావన వస్తే, మంత్రి వర్గం మార్పుల గురించి తనకేమీ చెప్పనవసరం లేదని; నచ్చిన వారిని వుంచి, నచ్చని వారిని సాగనంపమని ఊహించలేము. ముఖ్యమంత్రి అయినప్పటి నుంచీ జనార్ధనరెడ్డిగారి ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది. ఎంతటి శత్రువుతోనూ సర్దుకపోయే వైఖరి నవలంబిస్తున్నారు. వ్యతిరేకంగా వారి జోలికి ఆయన పోక పోవచ్చుననే భావించాలి.

కొత్త మంత్రులలో మర్రి శశిధర్ రెడ్డి వుంటాడని ఒక ఊహ. పివి రంగారావుకూ ప్రమోషన్ దక్కవచ్చు.

## కార్యదర్శులబదలీతర్వాతమిగిలిందిమంత్రులఉద్వాసనే!

సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రీన్ సిగ్నల్ అంత స్పష్టంగా లభించినా జనార్దన రెడ్డి తొందర పడలేదు. ఇప్పుడిక ఆలస్యం చేయడు. నచ్చని మంత్రుల జాబితాలో ఎవరెవరుంటారో మాట్లాడుతున్నట్లు తెలిసినా పూర్వపు అసహనం కన్పడనీయడం లేదు. ఆ ప్రవర్తనే కొనసాగితే -మరీ పచ్చిగా బయట పడుతున్న ఒక రిద్దరు మంత్రులను ఊడ బెరకడం తప్ప, తక్కిన జానకిరాం వంటి అంతరంగిక మంత్రులకు మంచి పోర్టుఫోలియో లభించే అవకాశం వుంది.

ఇవి గాక కార్పోరేషన్ ఛైర్మన్


కొరవ 7 పేజీలో


## జమీన్ రైతు

## ప్రకటనల రేటు పెంపు

పెరిగిన న్యూస్ ప్రింట్ ధర, మోయలేని భారంగా పరిణమిస్తున్న నిర్వహణా వ్యయం, అమిత ప్రియమై పోయిన ప్రింటింగ్ ఖర్చులతో పత్రిక నడపడం దుస్తరంగా వుంది. విధిలేని పరిస్థితులలో పత్రిక ప్రకటనల రేటు కొద్దిగా పెంచవలసి వస్తున్నది. ఈ సంచిక (3-7-1992) నుంచి ప్రకటనల రేట్లు క్రింది విధంగా మార్పు చేస్తున్నాము.

| | పాత ధర | కొత్తధర |
|---|---|---|
| కాలం సెంటీమీటరు | రూ. 10.00లు | రూ. 12.00 లు |
| ఫుల్ పేజీ | రూ.1900 లు | రూ.2250లు |
| అరపేజీ | రూ.950 లు | రూ. 1100లు |
| మొదటి పేజీ | 100 శాతం అదనం | |
| ఆఖరు పేజీ | 50 శాతం అదనం | |

### చందారేటు మార్పు

పత్రిక చందారేటులోనూ స్వల్పసవరణ చేయకతప్పడం లేదు. ఇక నుంచి పత్రిక చందా

| | |
|---|---|
| సంవత్సరానికి | రూ.100 లు |
| అర్ధసంవత్సరం | రూ.50 లు |
| విడిప్రతి | రూ.2.00 లు |

పాఠకులు, ప్రకటన కర్తలు, సహృదయంతో అర్థం చేసుకొని పత్రిక నిర్వహణకు యథాప్రకారం సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

– మేనేజరు


అరుణ్ ఐస్‌క్రీమ్స్

టౌన్‌హాల్ ఎదురుగ, నెల్లూరు.

మా అరుణ్ స్పెషాలిటీస్

| | | |
|---|---|---|
| కాజాగులాబ్ | స్పానిష్‌డిలైట్ | క్రంచ్‌కోన్ |
| రాయల్ అరేబియా | కేక్ ఐస్‌క్రీమ్ | బాదంబొనంజ |
| ఆడమ్ అండ్ ఈవ్ | బ్లాక్ మాజిక్ | పీచ్‌మెల్బా |
| ఇటాలియన్ డిలైట్ | కసాటు | ఆల్మండ్ క్రిస్ప్ |

*గమనిక: కౌంటర్ స్టాక్స్ పాయింట్స్ ఇవ్వబడును. కావలసిన వారు సంప్రదించండి.*

సేల్స్ ప్రమోటర్సు కావలెను. **Boys, Girls** చేరదలచిన వారు స్వయంగా సంప్రదించవలెను.

# ప్రగతి కాముక ప్రధాని మన పి.వి.కి
# ఆంధ్ర ప్రదేశ్ జన్మదిన శుభాకాంక్షలు





శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

"లౌకిక అలీన విధానం, పేదరికం నిర్మూలన, యువతరానికి నూతనావకాశాల కల్పన, ప్రజానీక శక్తియుక్తుల సంపూర్ణ వికాసం నా మౌలిక లక్ష్యాలు. జాతి ప్రగతికి అడ్డంకిగా పరిణమించే అవరోధాలను తొలగించడం నా ప్రాథమిక లక్ష్యం"

– పి.వి. నరసింహారావు

తెలుగు సాహితి సంస్కృతుల ప్రతీక - పి.వి.

పి.వి. ఏడాది పాలనలో...

★ ఆర్థిక సంస్కరణలు,

★ సుస్థిర రాజకీయ వ్యవస్థ,

★ కులమత వైషమ్యాల అదుపు,

ఆంధ్రఖ్యాతి, అఖండ జ్యోతి - పి.వి.

ప్రగతి పథంలో దేశాన్ని నడిపిన - పి.వి

★ విదేశీ మారకద్రవ్య నిల్వలు 1991 జూన్‌లో కేవలం రూ. 2383 కోట్లు మాత్రమే ఉండగా, 1992 మార్చి నాటికి రికార్డు స్థాయిన రూ.14,578 కోట్లకు చేరుకొన్నాయి.

★ విదేశీ మారకద్రవ్య చెల్లింపుల పథకం, భారతదేశ అభివృద్ధి బాండుల పథకం క్రింద రూ.6,400 కోట్ల నిధులు వసూలయ్యాయి.

★ కేంద్రంలో ఆర్థికలోటు మొత్తం జాతీయోత్పత్తిలో 5 శాతానికి, గణనీయంగా తగ్గిపోయింది.

★ 1991 ఆగస్టులో అత్యధిక స్థాయికి, 16.7 శాతం మేరకు చేరుకొన్న ద్రవ్యోల్బణం ప్రస్తుతం 11.7 శాతానికి తగ్గింది.

★ సువ్యవస్థితమైన పౌర పంపిణీ రంగానికి రూ. 250 కోట్లు కేటాయించబడింది.

★ పన్నుల విధానం సరళీకృతమై, స్వచ్ఛందంగా పన్నుమొత్తాల సరఫరాలుకు ప్రోత్సాహం లభించింది.

★ 1991 ఆగస్టులో రూ. 129.77 కోట్లు వున్న విదేశీయుల పెట్టుబడులు, నూతన పారిశ్రామిక విధానం ఫలితంగా, 1992 మే నాటికి రూ. 1527.90 కోట్లకు పెరిగాయి.

★ అత్యంత ప్రమాదకరమైన ఉగ్రవాద ఎల్.టి.టి.ఇ. సంస్థ నిషేధించబడింది.

★ ఇటీవల రియో డి జనిరోలో జరిగిన ధరిత్రి సదస్సులో భూగోళ కాలుష్యనివారణకు సత్వర చర్యలు చేపట్టాలనే భారతదేశ ప్రతిపాదనకు సర్వత్రా హర్షామోదాలు లభించాయి.

## శాంతియుత క్రాంతికి మార్గదర్శి మన ప్రధాని.

కమీషనర్, సమాచార, పౌరసంబంధాలశాఖ ఆం.ప్ర.

